సాక్షి
పల్నాడు
శనివారం। 10। ఆగస్టు। 2024



మహాలక్ష్మిదేవిగా కనకదుర్గమ్మ
తెనాలిరూరల్: మండలంలోని కఠెవరం గ్రామ జీనీ కాలనీలో గల దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మ కొల్హాపూర్ మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు.



వైభవంగా బండ్లమ్మ కొలుపులు
పిట్టలవానిపాలెం: మండలంలోని గోకరాజునల్లి బోయినవారిపాలెం గ్రామంలో బండ్లమ్మ కొలుపులు వైభవంగా నిర్వహించారు. మహిళలు నీరు వారబోసి మొక్కుబడులు తీర్చుకున్నారు.

ధనలక్ష్మి అలంకారంలో బండ్లమ్మ


పిట్టలవానిపాలెం: శ్రావణమాసం మొదటి శుక్రవారం బండ్లమ్మను ధనలక్ష్మిగా అలంకరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

ఇద్దరు ఐఆర్ఎస్ అధికారుల బాధ్యతల స్వీకారం
లక్ష్మీపురం: కేంద్ర జీఎస్టీ శాఖకు చెందిన ఇద్దరు అడిషనల్ కమిషనర్లు గుంటూరులో ఒకేరోజు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గుంటూరు రింగురోడ్డు లోని జీఎస్టీ కస్టమ్స్ అప్పీల్స్ కమిషనరేట్ అడిషనల్ కమిషనర్‌గా నూతలపాటి సౌమ్య శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించగా, గుంటూరు కన్నవారితోట జీఎస్టీ ప్రధాన కార్యాలయ అడిషనల్ కమిషనర్‌గా ఎస్.మధుసూదనరెడ్డి మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టారు. నూతలపాటి సౌమ్య విజయవాడలోని కస్టమ్స్ హెడ్ క్వార్టర్స్ నుంచి బదిలీపై గుంటూరుకు రాగా, మధుసూదనరెడ్డి అప్పీల్స్ కమిషనరేట్ (గుంటూరు) నుంచి జి.ఎస్.టి కమిషనరేట్ (గుంటూరు)కు రొటేషన్‌పై వచ్చారు.

దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలి


చిలకలూరిపేట: వివిధ కారణాలతో చదువు మధ్యలో నిలిపివేసిన వారు దూర విద్యను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యావంతులుగా ఎదగాలని ఏపీ సార్వత్రిక విద్యాపీఠం స్టేట్ కో ఆర్డినేటర్ షేక్ అక్బర్ అలి చెప్పారు. మండల విద్యావనరుల కేంద్రంలో దూర విద్య పదోతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో చేరేందుకు 14 సంవత్సరాల వయసు నిండి ఉండాలని, ఇంటర్‌లో చేరేందుకు 15 సంవత్సరాల నిండి ఉండాలని చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 27లోపు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్లు పొందవచ్చని చెప్పారు. విద్యాపీఠం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాపీఠం డీసీ షేక్ హుస్సేన్, ఎంఈఓ కె.లక్ష్మి, ఎంఈఓ–2 వీవీఎస్ రత్నకళ, ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్ హెచ్ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, మోడరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

18న పవర్ లిఫ్టింగ్ పోటీలు
మంగళగిరి: గుంటూరు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్(మెన్,ఉమెన్) క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ 2024 పోటీలు తెనాలిలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కరరావు, షేక్ సంధాని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలను జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సాయి రేవతి, క్విజ్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 8 గంటలకు బాడీ వేయింగ్ ప్రారంభమవుతుందని, పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టర్స్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు. పోటీలలో విజయం సాధించిన వారు వచ్చే నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

యార్డులో 33,615 బస్తాల మిర్చి విక్రయం


కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 28,881 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 33,615 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.16,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి 18,700 వరకు లభించింది. ఏసీ కామన్ రకం మిర్చి రూ. 8,200 నుంచి రూ. 16,500 వరకు లభించింది. ఏసీ ప్రత్యేక రకం రూ. 8,500 నుంచి రూ. 18,300 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,500 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 15,568 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగునీటి సమాచారం
తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 5527 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 256 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్‌కు 1460 క్యూసెక్కులు, తూర్పు కెనాల్‌కు 565 క్యూసెక్కులు, పశ్చిమ కెనాల్‌కు 245 క్యూసెక్కులు, నిజాంపట్నం కాలువకు 415 క్యూసెక్కులు, కొమ్మమూరు కాలువకు 2140 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు.

పెల్లుబికిన ఆగ్రహం

రాజ్యాంగబద్ధంగా నడచుకుంటామని ప్రమాణం చేసిన కూటమి నేతలు అదే రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరుతో నిర్మించిన సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడికి తెగబడ్డారు. ఈ దుశ్చర్యపై పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబికింది. పలుచోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు.

జిల్లా వ్యాప్తంగా నిరసనలు



పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, నాయకులు

- పలుచోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం
- ప్రజల మనస్సుల్లో నుంచి మాజీ సీఎం జగన్ పేరును చెరిపేయలేరు
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: విజయవాడలోని డాక్టర్ అంబేడ్కర్ స్మృతి వనం ఏర్పాటుచేసిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరున్న శిలాఫలకాలను ధ్వంసం చేసి ఆయన పేరు చెరిపేయాలని చూడటమంటే దేశ ప్రజలను అవమానించటమేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో జరిగిన సంఘటనను ఖండిస్తూ శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, పార్టీ ఎస్సీ నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ శిలాఫలకాలపై వైఎస్ జగన్ పేరును చెరిపివేసినా ప్రజల మనస్సులో ఉన్న ఆయన పేరును చెరిపేయలేరని స్పష్టం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని పోలీసులు వెంటనే అరెస్టుచేయాలని, ధ్వంసం చేసిన శిలాఫలకాలను వారి సొంత ఖర్చులతో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, స్వచ్ఛాంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.సుజాతాపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మల్లెల అశోక్ మాట్లాడగా, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, రొంపిచర్ల మండల ఉపాధ్యక్షుడు గుండాల వెంకటేష్, నాయకులు పంగులూరి విజయకుమార్, గంటినపాటి గాబ్రియేలు, హిదాయిత్‌ఖాన్, పలువురు ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో చీకటి రోజు

సత్తెనపల్లి: ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజని వైఎస్సార్ సీపీ, ప్రజా దళిత సంఘాలు పేర్కొన్నాయి. విజయవాడ స్వరాజ్ మైదానంలో గురువారం రాత్రి 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' విగ్రహ శిలాఫలక ధ్వంసంపై సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన, ధర్నా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిర్వహించారు. ముందుగా తాలూకా సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి వారి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసచక్రవర్తి, డీఎస్పీ జి.గురునాథ్‌బాబులకు వినతిపత్రం అందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చర్లంచర్ల సాంబశివరావు,



సత్తెనపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దావులూరి కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి కృపావరం పాల్గొన్నారు.

రెంటపాళ్లలో నిరసన

విజయవాడ స్వరాజ్ మైదానంలోని అంబేడ్కర్ మహా శిల్ప శిలాఫలకాన్ని, గత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేరును గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం పట్ల రెంటపాళ్ల గ్రామంలో నిరసన వ్యక్తం చేశాయి. అచ్చంపేట– సత్తెనపల్లి ప్రధాన రహదారిపై కూర్చొని దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలుగుదేశంపై
ముస్లింల ఆగ్రహం

- వక్ఫ్ చట్టం సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంపై ధ్వజం
- వెనక్కి తీసుకోకుంటే పోరాటం తప్పదని హెచ్చరిక
- వైఎస్సార్ సీపీ వ్యతిరేకించడాన్ని స్వాగతించిన మైనార్టీ వర్గాలు

సాక్షి ప్రతినిధి, గుంటూరు, లక్ష్మీపురం: వక్ఫ్ భూములపై కలెక్టర్లకు అధికారం ఇచ్చేలా కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును వైఎస్సార్ సీపీ వ్యతిరేకించడాన్ని ముస్లిం వర్గాలు స్వాగతిస్తున్నాయి. ఈ బిల్లును వైఎస్సార్‌సీపీ వ్యతిరేకించడంతో రాజ్యసభలో బిల్లు పెట్టకుండా కేంద్రం వెనక్కి తగ్గింది. ఈ బిల్లును పూర్తిగా వెనక్కి తీసుకోవాలని ముస్లిం సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ బిల్లు వక్ఫ్ భూములు, ఆస్తులను అన్యాక్రాంతం చేసేలా ఉందని మండిపడుతున్నాయి. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చిన తెలుగుదేశం పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తన తీరు మార్చుకోకుంటే పోరాటం తప్పదని హెచ్చరిస్తున్నాయి.

వక్ఫ్ ఆస్తులపై జోక్యం తగదు


ముస్లింల మత కార్యక్రమాలకు దానం చేసిన భూములపై ఇతరుల జోక్యం అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇందు కోసం ప్రవేశపెట్టే బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవాలి. దీనిపై బిల్లు పెట్టటం రాజ్యాంగ విరుద్ధం. 1945 చట్టం ప్రకారం సెక్షన్ 40లో వక్ఫ్ ఆస్తిని వక్ఫ్ బోర్డు ఆస్తిగా దాఖలు చేయటం జరిగింది, అయితే కొత్తగా సెక్షన్ 40ను రద్దు చేసి వక్ఫ్ ఆస్తిపై అధికారాన్ని కేంద్రం తీసుకోవాలని చూడటం విచారకం.

– ఇమాం జమాలుద్దీన్, క్రోసూరు

విభజన రాజకీయాల్లో భాగం


కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం. భూమి అనేది రాష్ట్ర జాబితాకు సంబంధించిన అంశం. కానీ కేంద్రం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ప్రకారం ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు ఉంటారని పేర్కొంది. ఇది వివాదాలు సృష్టించేందుకే. ఈ బిల్లు సమాఖ్య వ్యవస్థపై, రాజ్యాంగంలో పొందుపరిచిన మత స్వేచ్ఛపై ప్రత్యక్షదాడి.

– షేక్ గాలీబ్‌షా, మాజీ కౌన్సిలర్, చిలకలూరిపేట

దురుద్దేశాలతోనే జోక్యం


కేంద్ర ప్రభుత్వం దురుద్దేశాలతోనే వక్ఫ్ చట్టంలో జోక్యం చేసుకోవడం సరికాదు. ఇది ముస్లింలపై వివక్షతో చేస్తున్న కార్యక్రమం. వక్ఫ్‌బోర్డు పరిధిలో ఉండే దర్గా, మసీదు ఆస్తులను స్వాధీనం చేసుకొనేందుకు పన్నిన కుట్రపూరితమైన ఎత్తుగడ. ఈ బిల్లుకు టీడీపీ వంతపాడటం సిగ్గుచేటు. ఇది వ్యతిరేకించదగ్గ బిల్లు.

– ఏపీఎం సుభాని, వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి

కేంద్రంపై టీడీపీ, జనసేన ఒత్తిడి తేవాలి


పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లుకు తెలుగుదేశం, జనసేన మద్దతు పలకడం సరికాదు. ఎన్నికల ముందు ఆ పార్టీలు ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాయి. ఇప్పుడు అన్యాయంగా మైనార్టీలకు ద్రోహం చేశాయి. తక్షణమే బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

– షేక్ జీయావుర్ రెహ్మాన్, ముస్లిం మైనార్టీ నాయకులు

రేషన్ బండికి రెడ్ సిగ్నల్

రాష్ట్రంలో అరాచక పాలనకు తెరతీసిన కూటమి ప్రభుత్వం తాజాగా పేదలపై కక్ష కట్టింది. కూలి పనులు మానుకుని రేషన్ షాపునకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న చెల్లెమ్మలు.. బియ్యం మూట నెత్తిన పెట్టుకుని మోయలేక అవస్థలు పడుతున్న అవ్వాతాతలను చూసిన అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. ఇంటి వద్దకే రేషన్ సదుపాయం కల్పించారు. చెల్లెమ్మలు, అవ్వాతాతల కష్టాలు తొలగాయి. పేదల ఆనందం గిట్టని చంద్రబాబు రేషన్ బండ్లకు బ్రేక్ వేశారు. ఇంటింటికి వెళ్లి రేషన్ పంపిణీ విధానాన్ని రద్దు చేశారు.

- ఎండీయూ వాహనాలను ఉపసంహరిస్తున్న ప్రభుత్వం
- ఆందోళనలో లబ్ధిదారులు
- గత ఐదేళ్లు ఇళ్ల వద్దే రేషన్ అందజేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- ఉపాధి కోల్పోనున్న వందలాది ఎండీయూ ఆపరేటర్లు



నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డిపేటలో ఎండీయూ వాహనం ద్వారా రేషన్ సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

నరసరావుపేట: జిల్లాలో 6,45,110 కార్డుదారులు ఉన్నారు. వారందరికీ 402 ఎండీయూ వాహనాల ద్వారా ప్రతినెలా రేషన్ అందజేస్తున్నారు. గడిచిన ఎనిమిదిరోజుల వ్యవధిలో 4,21,137మంది లబ్ధిదారులకు రేషన్ అందజేయగా, 2,23,973 మందికి ఇవ్వాల్సి వుంది. ప్రతి నెలా 90శాతం మందికి పైగా రేషన్ పక్కాగా ఇళ్ల వద్దకే వెళ్లి అందజేస్తున్నారు. కూలీకి వెళ్లే లబ్ధిదారులతోపాటు మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని పలు గిరిజన తండాలకు ఎండీయూ వాహనాల ద్వారానే రేషన్ పంపిణీ జరుగుతుంది. గురువారం నాటికి బొల్లాపల్లి మండలంలో 20,838 కార్డులు ఉండగా 10,580మందికి (50.8)శాతం మందికి అందజేశారు. జిల్లాకేంద్రమైన నరసరావుపేటలో 56,674 కార్డులకుగాను 44,389మంది(78.3శాతం)కి అందజేశారు. దీనిలో ఎండీయూ ఆపరేటర్ ప్రధాన భూమిక పోషిస్తున్నాడు. ప్రతి వాహనానికి సుమారుగా 1500లకు పైగా కార్డులను కేటాయించారు. ప్రతి నెలా 17వ తేదీలోగా ప్రతి కార్డుదారుడి ఇంటి వద్దకు వెళ్లి వారిని పిలిచి అందజేస్తున్నారు. కూలీకి వెళ్లే లబ్ధిదారులు రేషన్‌షాపుల చుట్టూ తిరగకుండా తమ ఇళ్లవద్దనే రేషన్ పొందుతున్నారు. పట్టణాల్లో మూడు వార్డులకు కలిపి ఒకవాహనం ద్వారా పంపిణీ చేస్తున్నారు. ప్రజలందరూ వాటి వద్దకు వచ్చి నిత్యావసరాలు తీసుకెళుతున్నారు.

ఇంటి వద్దకు రావాలి


ప్రతిరోజూ కూలీకి వెళుతుంటా. వాహనం వచ్చే ముందు సమాచారం ఇస్తున్నారు. ఆ రోజు ఇంటివద్దకే వచ్చిన వాహనం ద్వారా నిత్యావసరాలు తీసుకుంటా. గత నాలుగైదేళ్లుగా బాగుంది. గతంలో డీలర్ షాపు వద్దకు పదే పదే తిరిగితేనే అందేవి. ఒక్కొక్కసారి అయిపోయాయని చెప్పేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రభుత్వం ఇదే విధానం కొనసాగించాలి.

–సుబ్బాయమ్మ, మహిళా కూలీ, నరసరావుపేట

డీలర్ బియ్యం ఇవ్వనంటున్నాడు..


గతంలో రేషన్ బియ్యం కోసం ఇన్ని అగచాట్లు పడలేదు. ఇంటిముందుకే వచ్చి బియ్యం అందజేసే వారు. ప్రస్తుతం డీలర్లు బియ్యం ఇవ్వకుండా రూ.13 ఇస్తాం తీసుకోండి లేకుంటే లేదని అంటున్నారు. బహిరంగంగానే లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండా రేషన్‌డీలర్లు బెదిరిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ బియ్యం తీసుకోకుండా చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలకు బియ్యం సక్రమంగా అందేలా చూడాలి.

– పోసా సుబ్బమ్మ వినుకొండ

మా ఉపాధి పోతుంది


నేను 22,24,27 వార్డులకు చెందిన సుమారు 1500 కార్డుదారులకు రేషన్ బియ్యం అందజేస్తాను. మాకు ప్రభుత్వం ఈ వాహనం సబ్సిడీ ద్వారా అందజేస్తుంది. ప్రతి నెలా కిస్తీ కడుతుంటా. నాకు నెలకు రూ.12వేల వరకు ఆదాయం లభిస్తుంది. వాహనాలను తొలగించటం వలన ఉపాధి పోతుంది. వాటిని కొనసాగించాలి.

–దావల రమేష్, వాహన ఆపరేటర్, నరసరావుపేట

గంటల తరబడి నిలబడాలి


ప్రతి నెలా 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచే రేషన్ బండి ఇంటింటికి వచ్చేది. ఆ వాహనాలను ఆపి వేయడం వలన మా లాంటి వృద్ధులకు ఇబ్బంది. ఎక్కడో ఉండే రేషన్ షాపునకు వెళ్లి రేషన్ తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుంది. రేషన్ షాపు నుంచి ఇంటి వరకు బియ్యం మూట మోయాలంటే కష్టం. రిక్షా మాట్లాడుకుంటే అదనపు ఖర్చు. ఇప్పటి వరకూ ఆ బాధ లేదు.

– తొట్టెంపూడి కోటిమహాలక్ష్మమ్మ, రాజుపాలెం

ఎండీయూ వాహనాలను కొనసాగించాలి


ఎండీయూ వాహనాలను కొనసాగించాలి. ఈ వాహనాల వలన చాలా మంది సమయానికి రేషన్ బియ్యం తీసుకుని కూలి పనులకు వెళుతున్నారు. రేషన్ షాపు తెరిచే సరికే ఉదయం 10 గంటలు అవుతుంది. ఒక్కసారిగా బియ్యం కోసం అందరూ రావడం వలన గంటల తరబడి నిలబడాల్సి ఉండడమే గాక, ఆ రోజు కూలి కూడా పోతుంది.

– దూదేకుల మౌలాబీ, వీరమ్మ కాలనీ, రాజుపాలెం

టీచర్‌తోపాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

- విధుల నుంచి మరో ముగ్గురిని తొలగిస్తూ డీఈఓ ఉత్తర్వులు
- ఆదర్శ పాఠశాలలో ఆర్‌జేడీ విచారణ



పాఠశాలలో విచారణ నిర్వహిస్తున్న ఆర్‌జేడీ రామలింగారెడ్డి, డీఈఓ వెంకటేశ్వర్లు

కారెంపూడి: విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు బోరుగడ్డ రవికుమార్‌తోపాటు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ నయోమి, వైస్ ప్రిన్సిపాల్ శుభశ్రీలను డీఈఓ వెంకటేశ్వర్లు సస్పెండ్ చేశారు. అనైతిక చర్యలకు కారకులుగా భావిస్తూ జూనియర్ అసిస్టెంట్ షేక్ ఖాజావలి, వార్డెన్ నాగలక్ష్మి, వాచ్‌మెన్ కె రత్నకుమారిలను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులిచ్చారు. కారెంపూడి ఆదర్శ పాఠశాలలో ఆర్‌జేడీ రామలింగారెడ్డి, డీఈఓ ఎం వెంకటేశ్వర్లు శుక్రవారం విచారణ నిర్వహించారు. విచారణ అనంతరం ఆర్‌జేడీ ఆదేశాలతో డీఈఓ ముగ్గురిని సస్పెండ్ చేస్తూ, మరో ముగ్గురు అవుట్ సోర్సింగ్ సిబ్బందిని సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులిచ్చారు. విచారణలో డిప్యూటీ డీఈఓ ఏసుబాబు, కారెంపూడి ఎంఈఓ రవికుమార్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే విచారణ సమయంలో తల్లిదండ్రులతో పాటు టీడీపీ నాయకులు సైదారావు, మోదీన్‌సా, బీజేపీ నాయకులు హనుమంతరావు తదితరులు ఆర్‌జేడి రామలింగారెడ్డికి పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్య ఉన్న గ్రూపు తగాదాలు, అలాగే లోపించిన క్రమశిక్షణను వివరించారు. విద్యార్థినుల భద్రతకు భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సవ్యంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారంతా కోరారు.

ఉద్ధృతంగా కృష్ణమ్మ



రామాపురం మత్స్యకారుల కాలనీ సమీపంలో నిలిపి ఉంచిన పడవలు

- పెరుగుతున్న వరద
- నదీ పరివాహక గ్రామ ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు
- కొట్టుకుపోయిన పడవలు, బోట్లు, వలలు

దాచేపల్లి: కృష్ణమ్మ ఉప్పొంగి ప్రవహిస్తోంది. శుక్రవారం కూడా వరద ఉద్ధృతి కొనసాగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 26 క్రస్ట్‌గేట్ల ఎత్తి దిగువకు నీరు విడుదల చేయటంతో మండలంలోని పొందుగల, రామాపురం, తంగెడ, భట్రుపాలెంలలో కృష్ణానదిలో నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తహసీల్దార్ వైవీ.కుటుంబరావు రెవెన్యూ సిబ్బందిని, పోలీసులను అప్రమత్తం చేశారు. నదిలోకి ఎవ్వరు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. నదిలో నీటి ప్రవాహం పెరుగుదల తీరును ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ సమీప నివాస గృహాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

కష్టాల్లో మత్స్యకారులు

కృష్ణానది ఒడ్డున ఉన్న రామాపురం మత్స్యకారుల కాలనీకి 10 అడుగుల దూరంలో ప్రమాదకరస్థాయిలో నీరు ప్రవహిస్తోంది. ఎగువ నుంచి నీటి విడుదల ఎక్కువైతే మత్స్యకారుల కాలనీ ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఇక్కడ నివాసం ఉంటున్న 23 మత్స్యకారుల కుటుంబాలను అధికారులు అప్రమత్తం చేశారు. కాలనీ ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు మత్స్యకారులు కూడా సిద్ధమయ్యారు. నదిలో నీటి ప్రవాహం క్రమేపీ పెరుగుతుండటంతో పడవలు, బోట్లను నది ఒడ్డున కట్టేశారు. నీటి ప్రవాహంలో రెండు పడవలు, 100 కిలోల వలలు కొట్టుకుపోయినట్లు మత్స్యకారులు చెప్పారు.

నిలిచిన చేపల వేట
కృష్ణానదిలో నీటి ప్రవాహం పెరుగుతుండడంతో రామాపురం, పొందుగల, తంగెడలో నివాసం ఉంటున్న మత్స్యకారులు చేపల వేట నిలిపివేశారు. ఐదు రోజులుగా నదిలో నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు మత్స్యకారులకు సూచించటంతో వేటకు వెళ్లటం లేదు. నదిలో వేట నిలిచిపోవటంతో మత్స్యకారులు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చేపల వేట నిలిచిపోవటంతో తమకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని మత్స్యకారులు కోరుతున్నారు. నది ఒడ్డున ఉన్న పంట పొలాలు నీట మునిగాయి.

క్లుప్తంగా

ప్రైవేటు డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షుడిగా రాయల



నరసరావుపేటరూరల్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అనుబంధ ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వినుకొండ రోడ్డులోని రోటరీ క్లబ్ హాల్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షునిగా రాయల శ్రీనివాసరావు(వాగ్దేవి డిగ్రీ కళాశాల), కార్యదర్శిగా ప్రగడ రాజశేఖర్, కోశాధికారిగా మైనీడి శ్రీనివాసరావు(విక్టరీ డిగ్రీ కళాశాల)ను ఎన్నుకున్నారు. వీరితోపాటు ఉపాధ్యక్షుడిగా డి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షునిగా వీవీ ప్రసాద్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జెత్రిపోతుల రామాంజి, కోశాధికారి గుర్రాల వెంకటరెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని నూతన అధ్యక్షుడు రాయల శ్రీనివాసరావు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహంపై దాడి అమానుషం

జడ్పీటీసీ సభ్యుడు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి



అచ్చంపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడి చేయడం అమానుషమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్‌కు సముచిత స్థానం కల్పించేందుకు, భారతదేశం గర్వించే విధంగా ఉండాలన్న లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల ఎత్తులో అంబేడ్కర్ మహాశిల్పాన్ని నిర్మించారన్నారు. అలాంటి విగ్రహంపై కూడా దాడికి పాల్పడటం క్షమార్హం కాదన్నారు. దీనికి పూర్తి బాధ్యత రాష్ట్రప్రభుత్వమే వహించాలన్నారు.

డీఎస్సీ పరీక్షకు హాజరయ్యే గిరిజనులకు ఉచిత శిక్షణ

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు
- కలెక్టరేట్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం
- ప్రత్యేక నిధుల ద్వారా తండాలకు రోడ్ల నిర్మాణం
- నెలలో ఒకరోజు ప్రత్యేకంగా గిరిజన, ఎస్సీలకు గ్రీవెన్స్‌డే



గిరిజనులకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ సూరజ్ గనోరే

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్ష రాసే 150 మంది గిరిజన విద్యార్థులకు ఇచ్చే ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రార్థన గీతం, జ్యోతి ప్రజ్వలన, సేవాలాల్ మహారాజ్, ఏకలవ్య, వెన్నెల గంటి రాఘవయ్య, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా 2011నాటి జనాభా లెక్కల ప్రకారం 1.44 లక్షల మంది గిరిజనులు ఉన్నారని అన్నారు. జిల్లాలో 11 గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో 2377 మంది విద్యార్థిని, విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలలో 1107 మంది, మూడు గిరిజన కాలేజి వసతి వసతి గృహాలలో 239 మంది విద్యను అభ్యసిస్తున్నారన్నారు. జిల్లాలో ఎక్కువగా వెల్దుర్తి, మాచర్ల, మాచవరం, బొల్లాపల్లిలో ఎక్కువగా గిరిజనులు ఉన్నారన్నారు. కొన్ని గిరిజన పాఠశాలలో ప్రహరీలు, మరుగుదొడ్లు లేవని వాటి నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానమంత్రి జనమాన్ పథకం ద్వారా వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. సుమారు 134 మందికి 160 ఎకరాలు ఆర్‌వోఎఫ్ ఆర్ పట్టాలు అందజేశామని, ఇంకా ఏమైనా పెండింగ్ ఉంటే రానున్న రోజులలో వాటిని పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నెలలో ఒకరోజు గిరిజన, ఎస్సీలకు ప్రత్యేక ఫిర్యాదుల దినం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా బాగుందని ప్రశంసించారు. అధ్యక్షత వహించిన జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్థం చేసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందేలా చూడాలన్నారు. పిల్లలను బడులకు పంపి ఉన్నత చదువులు చదివేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి లోతేటి వరలక్ష్మి మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. పదో తరగతిలో ప్రతిభ కనపరచిన ఈశ్వర నాయక్, వెన్నెల బాయి, అభిషేక్ నాయక్, లావణ్యలను సత్కరించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, సంఘ నాయకులు కోటా నాయక్, శ్రీనునాయక్, రాంబాబు నాయక్, కృష్ణానాయక్, హీరాలాల్ నాయక్, చిన్నప్ప ప్రసంగించారు.

జిల్లాలో పలువురు ఎస్‌ఐలు బదిలీ

వెంటనే చార్జి తీసుకోవాలని ఎస్పీ ఆదేశం

నరసరావుపేట: జిల్లాలో పలు పోలీసుస్టేషన్లలో పనిచేస్తున్న ఎస్‌ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. దాచేపల్లి పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న డి.శివనాగరాజును పిడుగురాళ్ల పోలీసుస్టేషన్‌కు, గురజాల పీఎస్‌లో పనిచేసే సౌందర్‌రాజన్‌ను ముప్పాళ్ల పీఎస్‌కు, అక్కడ పనిచేస్తున్న పి.హజరత్తయ్యను డీసీబీకి బదిలీ చేశారు. నరసరావుపేట రూరల్ పీఎస్‌కు సీహెచ్ కిషోర్‌ను నియమించి అక్కడ పనిచేస్తున్న ఎం.రోశయ్యను సీసీఎస్‌కు బదిలీ చేశారు. దాచేపల్లి పీఎస్ ఎస్‌ఐ జి.సంధ్యారాణిని మాచర్ల టౌన్ పీఎస్‌కు బదిలీ చేసి అక్కడ పనిచేస్తున్న కె.అరుణను డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. వినుకొండ పీఎస్ ఎస్‌ఐ బీవీ కృష్ణారావును ఐనవోలు పీఎస్‌కు బదిలీచేసి అక్కడ పనిచేసే ఎం.లక్ష్మీనారాయణరెడ్డిని హెడ్‌క్వార్టర్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. డీసీబీ ఎస్‌ఐ జి.అనీల్‌కుమార్‌ని చిలకలూరిపేట పీఎస్‌కు బదిలీచేసి అక్కడ పనిచేసే జి.రవికృష్ణను డీసీబీకి బదిలీ చేశారు. సత్తెనపల్లి టౌన్ పీఎస్ ఎస్‌ఐ ఎం.సత్యనారాయణను వినుకొండ పీఎస్‌కు, అక్కడ పనిచేసే స్వర్ణలతను దిశ ఎస్‌ఐగా నియమించారు. నరసరావుపేట టుటౌన్ పీఎస్ ఎస్‌ఐ కె.సతీష్‌ను మాచవరం బదిలీ చేసి అక్కడ పనిచేసే షేక్ అమీనుద్దీన్‌ను అమరావతి పీఎస్‌కు బదిలీ చేశారు. సీసీఎస్ ఎస్‌ఐ ఎం.మోహన్‌ను పిడుగురాళ్ల ఎస్‌ఐగా నియమించి అక్కడ పనిచేసే పి.రబ్బానీని హెడ్‌క్వార్టర్‌కు బదిలీ చేశారు. సీసీఎస్ ఎస్‌ఐ ఎల్.లోకేశ్వరావును శావల్యాపురం ఎస్‌ఐగా నియమించి అక్కడ పనిచేసే సీహెచ్.సురేష్‌ను నకరికల్లు ఎస్‌ఐగాను, కె.నాగేంద్రరావును వెల్దుర్తి ఎస్‌ఐగా నియమించారు. పి.వంశీకృష్ణను నరసరావుపేట వన్‌టౌన్ ఎస్‌ఐగా నియమించి అక్కడ పనిచేసే సీహెచ్.మణికృష్ణను డీసీబీకి బదిలీచేశారు. చిలకలూరిపేట పీఎస్‌లోని ఎస్‌ఐ జి.పుల్లారావును నాదెండ్ల పీఎస్‌కు, అక్కడ పనిచేసే బలరామిరెడ్డిని సీసీఎస్‌కు బదిలీ చేశారు. చిలకలూరిపేట పీఎస్ ఎస్‌ఐ వి.బలరామకృష్ణను యడ్లపాడు ఎస్‌ఐగా నియమించి అక్కడ పనిచేసే రాజీవ్ శామ్యూల్‌కుమార్‌ను సత్తెనపల్లి పీఎస్‌కు బదిలీ చేశారు. ఎస్‌ఐ బాబును దిశా పీఎస్‌కు, ఏ.రఘుపతిరావును డీసీఆర్‌బీకి, పి.బాలును పెదకూరపాడు పీఎస్‌కు బదిలీచేసి అక్కడ పనిచేసే సీహెచ్.వెంకటేశ్వర్లును దిశ పీఎస్‌కు బదిలీ చేశారు. ఎస్‌ఐ కె.శ్రీనివాసరావును దిశ పీఎస్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరూ వెంటనే తమ స్థానాల్లో చార్జి తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

మరికొందరు...

జిల్లాలో గురువారం రాత్రి 17మందిని బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు మరో తొమ్మిది మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో జిల్లాకు కేటాయించబడిన ఎం.ఉమామహేశ్వరరావును ఈపూరు ఎస్‌ఐగాను, అక్కడ పనిచేసే షేక్ మహమద్ ఫ్రాజ్‌ను దాచేపల్లి పీఎస్‌కు బదిలీ చేశారు. కె.వేణుగోపాల్‌ను రాజుపాలెం పీఎస్‌కు, అక్కడ పనిచేసే సయ్యద్ షమీర్‌బాషా హెడ్‌క్వార్టర్‌కు బదిలీ చేశారు. డి.అశోక్‌ను రొంపిచర్ల పీఎస్‌కు, అక్కడ పనిచేస్తున్న కె.పాల్ రవీంద్రను బెల్లంకొండ పీఎస్‌కు, ఎస్.రాజేష్‌ను సీసీఎస్‌కు బదిలీ చేశారు. లేఖ ప్రియాంకను నరసరావుపేట రూరల్ పీఎస్‌కు, అక్కడ పనిచేస్తున్న ఏ.బాలకృష్ణను బండ్లమోటు పీఎస్‌కు, డి.చెన్నకేశవులును చిలకలూరిపేట పీఎస్‌కు బదిలీ చేశారు. ఎల్.సుధీర్‌కుమార్‌ను దుర్గి పీఎస్‌కు, సీహెచ్.నాగార్జునను రెంటచింతల పీఎస్‌కు, ఎం.నారాయణను మాచర్ల పీఎస్‌కు, అక్కడ పనిచేస్తున్న పి.రాజశేఖర్‌ను హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ చేశారు. పి.పెంచలనరసింహను పెదకూరపాడు పీఎస్‌కు, అక్కడ పనిచేసే వి.వెంకటరావును డీఎస్‌బీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరందరూ వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.

విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు

- సహాయ వ్యవసాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవరాయలు
- నకరికల్లులోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీకృష్ణదేవరాయలు

నకరికల్లు: క్రయ, విక్రయాల్లో నిబంధనలు పాటించకున్నా... రైతులకు ఇబ్బంది కలిగేలా విత్తనదారులు వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని సహాయ వ్యవసాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవరాయలు హెచ్చరించారు. విత్తనమో రామచంద్రా అంటూ సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి వ్యవసాయశాఖ అధికారులు స్పందించారు. స్థానిక విత్తనాల దుకాణాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులు పరిశీలించారు. విత్తనాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లు తనిఖీ చేశారు. నకరికల్లు, కుంకలగుంట, చీమలర్రి, రూపెనగుంట్ల గ్రామాల్లోని రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బత్తుల శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తే మండల వ్యవసాయాధికారి 8331056952 నంబరును, సహాయ వ్యవసాయ సంచాలకులు 8331056947 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. సీజన్ ప్రారంభం కన్నా రూ.100 అధికంగా విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు.

నిబంధనలు అతిక్రమించి అధికధరలకు విక్రయించిన వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రశీదుల్లో రైతు సంతకాలు, అమ్మకందారు సంతకాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతులు విధిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. విత్తనాల అమ్మకాలపై నిరంతం నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం, ప్రకాశం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభం

అనంతపురం తొలి ఇన్నింగ్స్ 324 ఆలౌట్



భార్గవరాజు, అనంతపురం



ప్రణుదీప్

నరసరావుపేటఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కెఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న అండర్-19 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో భాగంగా శుక్రవారం అనంతపురం, ప్రకాశం జిల్లాల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 324 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని భార్గవరాజు 110 బంతుల్లో 86 పరుగులు, ఎస్.మనోజ్ 47 బంతుల్లో 69 పరుగులు సాధించారు. ప్రకాశం బౌలర్ ఆర్.ప్రణుదీప్‌కు నాలుగు వికెట్లు లభించాయి. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి ఆరు పరుగులు సాధించింది. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మిన్ స్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు పర్యవేక్షించారు. శనివారం రెండవ రోజు ఆట కొనసాగనుంది.

న్యాయ మహాశిల్పంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

క్రోసూరు: విజయవాడలో స్వరాజ్ మైదానంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ మహాశిల్పంపై గురురాత్రి దాడి చేసిన సంఘ విద్రోహ వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989, నిబంధనలు 2015 ప్రకారం చర్యలు తీసుకోవాలని క్రోసూరులోని ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి నిరసన కార్యక్రమం చేపట్టారు. పలువురు మాట్లాడుతూ దోషులను కుటమి ప్రభుత్వం సీబీసీఐడీచే విచారణ చేసి నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. నిందితులను అరెస్టు చేయకపోతే బహుజనుల నుంచి తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో చిలకా పెదబాబు, గార్లపాటి దాసు, గణపల్లి రాజశేఖర్‌బాబు, దుద్దుల యోహాను, చిలక భాస్కరరావు, పెరుమాళ్లపల్లి కోటయ్య, నందిగం దేవదాసు, గుడేటి చిన్న, ప్రకాశం చిలక రాంబాబు, దుద్దుల చిన్న ఆక్కులు, నల్లపాటి శ్రీనివాసరావు దుగ్గి ఏడుకొండలు, చావల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన కలెక్టర్



విద్యార్థినికి మెమెంటో అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్

విజయపురిసౌత్ : మాచర్ల మండలం ఎత్తిపోతలలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఏ.లావణ్య ఈ ఏడాది పదో తరగతిలో 536 మార్కులు సాధించి పల్నాడు జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో రెండో స్థానంలో నిలిచింది. శుక్రవారం నరసరావుపేటలో జిల్లా కలెక్టర్ అరుణ్‌కుమార్ విద్యార్థిని లావణ్యను అభినందించి, మెమెంటో అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.దుర్గాభవాని మాట్లాడుతూ ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించారని కొనియాడారు. అనంతరం విద్యార్థిని లావణ్య ను అభినందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ డైరెక్ట్ 10th – ఒకే సం॥లో ఇంటర్ దూర విద్య ద్వారా BA / B.Com / B.Sc / MA / M.Com / M.Sc / MBA లకు సంప్రదించండి. శ్రీవర్ధని కోచింగ్ సెంటర్, 2/6 బ్రాడీపేట, గుంటూరు-2 Ph: 9652146801, 9553534072, 9440214612

REAL ESTATE

■ అమరావతి పరిసరప్రాంతాలలో నేషనల్ హైవే, IJM కొప్పురావూరు సమీపంలో UDA ఇళ్ళ స్థలాలు, పొలాలు, క్లియర్ టైటిల్‌తో కావలసిన వారు సంప్ర॥ 9346724984, 9885169444

■ మంగళగిరిలో అపార్ట్‌మెంట్ Sf t- 4k, 1200 Sft రెంట్ - 30k విజ్ఞాన్ యూనివర్సిటీ, 100 గ॥-10ఎ॥, రెంట్-20k, చిలకలూరిపేటలో 100 గ॥-4ఎ॥, రెంట్-20k, GNTలో గ॥ 23k. ✆ 96035 30555

FLAT FOR SALE

■ వర్ణిక నివాస్: ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వేగేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 40 లక్షలే. ఫోన్: 98481 10543, 70936 09070.

LAND FOR SALE

■ 1.65 acres of Land on Sale at Neppalli, A.P.2KM from Davuluru toll, 600 m from NH 65,4KM from Kankipadu ✆ 83099 87010

PLOT FOR SALE

■ గుంటూరు గోరంట్ల డాంఫామ్ ఎదురు అంజలి-3వ లే అవుట్‌లో Plot No-420 అమ్మబడును. సిద్ధ క్వార్టర్ గజాలు 100, 200, 400 అమ్మబడిన వారు సంప్రదించండి. 9988410052.

■ గుంటూరు, అమరావతిరోడ్, లాం ఫామ్‌లో CRDA అప్రూవడ్ కలిగిన 374 గజాలు గల ప్లాట్ అమ్మకమునకు కలదు. గజం రేటు-35000, నోబ్రోకర్స్‌కావలసినవారుసంప్ర॥ 8790640575

■ రేపల్లె 7.5 లక్షలకే 25 సెంట్లు భూమి & 100 ఎర్రచందనం మొక్కలతో కలిపి రి॥ చేయబడును. పిల్లల భవిష్యత్తు అక్షర భోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం. ✆ 96661 66407, 96031 84207

TOLET COMMERCIAL

■ గుంటూరు, అరండల్‌పేట 4/1, స్వర్ణ లోక్ కాంప్లెక్స్ 3వ అంతస్తులో 3500 చ॥అ॥ల బిల్డింగ్ ఆఫీసులకు షోరూంలకు అద్దెకి ఇవ్వబడును. ఫోన్: 9848114463

SERVICES

■ వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ మరియు వ్యక్తిగత లోనులు అతి తక్కువ వడ్డీతో రుణాలు, సిబిల్ అవసరం లేదు NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సెల్: 9501065342

BUSINESS OFFER

■ ICF కార్పొరేషన్ అగ్రికల్చర్, బిజినెస్, పర్సనల్, ఎడ్యుకేషన్, ప్రాపర్టీ పైన అమౌంట్ ఇవ్వబడును. ఏజెంట్స్ & DMA కావలెను. జీ+కమీ॥. ఫోన్: 7015828102

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299

HEALTH CARE

■ త్రాగుడు మాన్పించండి, త్రాగేవారికి తెలియకుండానే, అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు కొట్టకల్ కేరళ మందులతో వైద్యం. సంప్ర॥ ✆ 9440870099

CARE TAKERS

■ మక్కెన బ్రదర్స్ బేబీకేర్ టేకర్స్ సర్వీస్, హెల్త్ కేర్ టేకర్స్, బేబీకేర్ టేకర్స్, ANM, GNM, BSc నర్సింగ్ ఫిజియోథెరపీ మరియు మెడికల్ 12& 24గం॥లు సర్వీస్ చేయబడును ✆ 8885466598

WANTED

■ ఇంటి వద్దనే ఉండి 0/- రూపాయలతో సులభమైన ఆదాయం మీ ఫోన్ ద్వారా పొందాలనుకునేవారు వెంటనే సంప్ర॥ ✆ 7013703230, 9000441177

■ గుంటూరు పట్టణములో ఏ.టి. అగ్రహారం నందు గృహములో ఉండుటకు వాచ్‌మెన్ కుటుంబముతో కావలెను. వయస్సు 25 సం॥ల నుండి 45 సం॥లలోపు ఉండవలెను. ✆ 9398991579

■ Wanted Mother Teachers to Teach LKG to II (All Subjects) Cont: G.K.R High School, Pattabhipuram 1st Lane Guntur. Ph: 8897682399, 9493765964

■ ప్రముఖ కంపెనీ నందు ఒక గంట పార్ట్ టైం/ ఫుల్ టైం మాన్యువల్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ ఇవ్వబడును. వివరాల కు వాట్సాప్/కాల్ చేయండి. 9885682589

■ గుంటూరులో మార్బుల్ గ్రానైట్ వర్క్స్ చేయుటకు మార్బుల్ మేస్త్రి కావలెను. 8886868771, 8500815379

■ అతిథిగృహవృద్ధ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. సెర్వర్స్ & పిండివంటలు తయారు చేయుటకు హెల్పర్స్ కావలెను. వయస్సు 18-35 సం॥లోపు మాత్రమే. టైమ్: ఉ.8-సా.8 గం.ల వరకు & ఉ.9 గం.ల - సా.9 గం.ల వరకు, ఆకర్షణీయమైన జీతం, (P/T, F/T కలదు) లక్ష్మీపురం హరిహర మాల్ ప్రక్కన, గుంటూరు. ఫోన్ నెం.9396971896

■ గుంటూరు సరిపూడి సుజుకి షోరూంలో పని చేయుటకు అనుభవం కలిగిన GM అడ్మిన్ (F) సేల్స్ మేనేజర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. రియల్ ఎస్టేట్ రంగంలో చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 7799960149 / 199

■ YIP PVT LTD recruits Male or Female Age 18 to 45, Qul: 10th to Any Degree, Salary 18000 and above work from home facility is available. 8121818692

■ సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్ మార్కెటింగ్ మేనేజర్స్, ఇంటిలో పని వారు, వాటర్ ప్లాంట్‌లో డ్రైవర్లు మరియు పనివారు కావలెను. సంప్ర॥ 6305122366

■ PAPARAO HIGH SCHOOL, K.UPPALA PADU, near Tangutur, Prakasam (Dt.) Wanted Hindi, Science, Social Teachers to Teach Primary (Ladies) & High School Classes (E.M). Salary Negotiable Free Boarding, Lodging Cont. ✆ 7019326579, 8008622210

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9948666206,9573633520.

■ శ్రీనివాస్ ఆగ్రో సర్వీస్ మా కంపెనీ యొక్క రికార్డ్స్ రాయుటకు మరియు టెలికాలర్స్ & డేటా ఎంట్రీ వర్క్ చేయుటకు యువతీ / యువకులు కావలెను. వీక్లీ పేమెంట్ కలదు. 9059850803.

■ Wanted COOKS / CHEFS for Akshayapatra Foundation, Mangalagiri. Contact: 9533443131, 7097873362

■ ఒమేగా హాస్పిటల్ నందు వృద్ధులు, పేషెంట్స్, పిల్లలను చూసుకొనుటకు ఇంటివద్దకి / వంట పనికి వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 20K. ఫోన్: 8977639662, 8977639663

■ Wanted Immediately Freshers Minimum Qualification 10th With Two Wheeler, Earning Opportunity Upto 20,000/- to 30,000. Ph: 7416230522, 9100023737

■ TRANSPORT MANAGER *Graduate Male Candidate with Minimum Experience of 10 to 15 years in Transport industry. Arranging Driver for 40' feet trailer. *Handling Entire Transport Operations and Maintenance. Contact: 8125515555

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు వాల్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే

గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలనగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు చెప్పే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాగరాజును అంతమొందించేందుకే కిడ్నాప్

- ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యం
- నిందితులను మీడియాకు చూపకుండా పోలీసులు జాగ్రత్త
- బాధితుడు మీడియాతో మాట్లాడకుండా పోలీసుల ఆంక్షలు



వినుకొండలో చికిత్స కోసం నాగరాజును తరలిస్తున్న పోలీసులు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండలో సంచలనం కల్గించిన ఒంటేరు నాగరాజు కిడ్నాప్ వ్యవహారం ఎట్టకేలకు సుఖాంతమైంది. గురువారం వినుకొండ రూరల్ మండలం వెంకుపాలెం సమీపంతో దుర్గి మండలం జంగమహేశ్వరపాడు గ్రామానికి చెందిన ఎనిమిది మంది నాగరాజును కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్ సమాచారం తెలుకునున్న పోలీసులు చాకచక్యంగా ఫోన్ సిగ్నల్ ఆధారంగా బొల్లాపల్లి మండలం మర్రిపాలెం వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని నాగరాజును కాపాడారు. రాత్రి 10 గంటల తరువాత నాగరాజును వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

ఆరుగురు నిందితులు అరెస్ట్

ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సీఐ శోభన్‌బాబు తెలిపారు. కిడ్నాప్‌లో పాలుపంచుకున్న టంగుటూరి మల్లికార్జున, గోపి, కొండలు, ఆరెద్దుల మణి, ఆవుల జల్లయ్య, కంచర్ల రామాంజనేయులు, పాశం ఏడుకొండలును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కిడ్నాప్ వ్యవహారంలో ఎనిమిది మంది ఉన్నారని నాగరాజు కుటుంబసభ్యులు ఆరోపిస్తుండగా పోలీసులు మాత్రం ఏడుగురు నిందితులు ఉన్నారని అందులో ఒకరు పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు.

నాగరాజును హత్య చేసేందుకే...

కిడ్నాప్‌కు గురైన నాగారాజును అంతమొందించేందకే కిడ్నాప్ చేశారని అంటున్నారు. నాగరాజును స్వగ్రామం తీసుకెళ్లి అక్కడే హత్యచేయాలనే ఉద్దేశ్యంతోనే సుమారు 40 కిలోమీటర్లు బొలెరో వాహనంలో తీసుకెళ్లారు. తమ గ్రామంలోనే హత్య చేసి అందరినీ భయభ్రాంతులకు గురిచేయాలనే నిందితుల ఉద్దేశంగా భావిస్తున్నారు.

రహస్యంగా నిందితుల తరలింపు

నిందితులను రహస్యంగా నర్సరావుపేట ఎస్పీ వద్దకు తరలించినట్లు పోలీసులు చెబుతున్నారు. బండ్లమోటు పోలీస్టేషను పరిధిలో కేసు నమోదుచేసి మీడియాకంట పడకుండా జాగ్రత్తపడ్డారు. శాంతిభద్రతల పేరుతో మీడియాకు సమాచారం ఇవ్వలేదు. నాగరాజును కూడా మీడియాతో మాట్లానివ్వకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎట్టకేలకు హత్య జరగకుండా పోలీసులు తీసుకున్న చర్యల పట్ల ప్రజలు బాధితుని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పులిచింతలకు జలకళ



35.25 టీఎంసీల నిల్వతో పులిచింతల ప్రాజెక్టు

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 35.25 టీఎంసీలు. ప్రాజెక్టు సామర్థ్యం 45.77 టీఎంసీలు. ఎగువ నుంచి 2,30,085 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు ఆరు గేట్లను రెండు మీటర్లు పైకి ఎత్తి దిగువకు 2,30,085 టీఎంసీలు వదులుతున్నారు.

చందన అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు

పెదకాకాని: భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారి మూల విరాట్‌ను చందనంతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పొంగలి నైవేద్యాల్ని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్లకు నివేదించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుచేశారు. భ్రమరాంబ అమ్మవారికి శ్రావణమాస శుక్రవారాలలో పసుపు కొమ్ములు, లక్ష మల్లెపూలు, గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు డీసీ డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. పూజల్లో అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో ఒంటరి మహిళ హత్య

- నిందితుడు ఒడిశాకు చెందిన వలస కార్మికుడిగా గుర్తింపు
- పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు



నిందితుడు రాజు మాలిక్ ఫోటో



మృతదేహం వద్ద వివరాలు నమోదు చేస్తున్న రూరల్ సీఐ సుబ్బనాయుడు, ఎస్సై బలరామ్‌రెడ్డి

నాదెండ్ల: భర్తను కోల్పోయి ఒంటరిగా నివసిస్తున్న మహిళను అర్ధరాత్రి ఒడిశాకు చెందిన యువకుడు హత్య చేసిన సంఘటన పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌బీ (45) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈమె భర్త నాగూర్‌సాహెబ్ మూడు నెలల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. సొంతిల్లు లేకపోవటంతో స్థానిక పీర్లచావిడీలోని గదిలో నివసిస్తోంది. గ్రామానికి చెందిన గాజుల మీరయ్య గ్రామంలోని మిల్లుల్లో కూలీలను సరఫరా చేస్తుంటాడు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన రాజుమాలిక్ అనే వ్యక్తి మీరయ్య దగ్గర పనిచేస్తుంటాడు. రెండేళ్ల కిందట రాజుమాలిక్, అతని భార్య అతని అన్న నారాయణ మాలిక్, వదినతో కలిసి రాజీవ్‌గాంధీకాలనీలోని అద్దె ఇంట్లో నివాసం ఉన్నారు. ఇంటి అద్దె చెల్లించకపోవటంతో రాజుమాలిక్, అతని భార్యను ఇల్లు ఖాళీ చేయించారు. అదేసమయంలో అతని భార్య ఒడిశాలోని పుట్టింటికి వెళ్లింది. దీంతో మేస్త్రీ మీరయ్య రాజుమాలిక్‌ను పీర్ల చావిడీలోని మరో గదిలో ఉండమని చెప్పటంతో అక్కడే నివసిస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి రాజుమాలిక్ పక్క గదిలో నిద్రిస్తున్న షేక్ మస్తాన్‌బీ చేతులు, కాళ్లు కట్టేసి చీరతో గొంతునులిమి హత్య చేసి పరారయ్యాడు. స్థానికులతో సమాచారం తెలుసుకున్న రూరల్ సీఐ బి సుబ్బనాయుడు, ఎస్సై జె బలరామ్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. గుంటూరు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. మృతురాలు మస్తాన్‌బీ కుమార్తె జాన్‌బీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

లైంగికదాడి చేసి హత్య చేసినట్లు భావిస్తున్న పోలీసులు

ఒంటరిగా నివసిస్తున్న మస్తాన్‌బీని ఒడిశాకు చెందిన యువకుడు హత్య చేయటంతో స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమౌతోంది. కొద్దిరోజులుగా పీర్ల చావిడీ గదుల్లో నివాసం ఉంటున్న రాజుమాలిక్ మద్యం, గంజాయి వినియోగిస్తుండటంతో ఇది గుర్తించిన స్థానికులు అతన్ని అక్కడి నుంచి ఖాళీ చేయమని హెచ్చరించారు. అయితే గురువారం రాత్రి ఏం జరిగిందో తెలియదు కానీ పక్కగదిలోని మస్తాన్‌బీపై లైంగికదాడి చేసి ఆపై హత్య చేశాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి దర్యాప్తు చేయనున్నారు. పరారీలో ఉన్న రాజుమాలిక్ ఫోటోను ఇన్‌స్టాగామ్‌లో పోలీసులు గుర్తించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

బాలికను మోసగించిన కేసులో మూడు నెలల జైలు

చిలకలూరిపేటటౌన్: బాలికను ప్రేమించానంటూ మోసగించిన యువకుడికి న్యాయస్థానం మూడునెలల జైలుశిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చిలకలూరిపేట మండలం పోతవరం గ్రామానికి చెందిన బాలికను పట్టణంలోని ఆది ఆంధ్ర కాలనీకి చెందిన బండారు రవికుమార్ 2019 మార్చి 21వ తేదీన ఉదయం 9 గంటలకు బాలిక ఇంటినుంచి గుంటూరుకు తీసుకెళ్లాడు. మాయమాటలు చెప్పిన విషయాన్ని గ్రహించిన బాలిక వాష్‌రూంకు వెళ్లొస్తానంటూ తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు అక్కడి చేరుకుని తమ కుమార్తెను ఇంటికి తెచ్చారు. అనంతరం పోలీసులను ఆశ్రయించడంతో అప్పటి ఎస్‌ఐ జి అనిల్‌కుమార్ మోసగించిన రవికుమార్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు. అప్పట్లో కోర్టుకు చేరిన ఈ కేసును ఏపీపీ సుకుమార్ వాదనల అనంతరం గుంటూరులోని 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జువైనల్ జస్టిస్‌బోర్డు న్యాయమూర్తి నవ్యశ్రీ తీర్పునిచ్చారు.